# జీవ శాస్త్రం- శాఖలు

1. ప్రపంచంలో జంతువుల విస్తరణ గురించి తెలియజేసే శాస్త్రం ?

జ. జంతు భూగోళ శాస్త్రం

2. జంతు, వృక్షాల శరీర ధర్మాల గురించి తెలియజేసే శాస్త్రం ?

జ. శరీర ధర్మ శాస్త్రం

3. జీవిలో గుడ్డు దశ నుంచి ప్రౌఢ దశ వరకు జరిగే పెరుగుదల అభివృద్ధిని గురించి తెలియజేసే జీవ శాస్త్ర శాఖ?

జ. పిండోత్పత్తి శాస్త్రం

4. జీవులకు అవి నివసించే ఆవరణానికి మధ్య సంబంధాన్ని తెలియజేసే శాస్త్రం ?

జ. జీవావరణ శాస్త్రం

5. వైరస్, బాక్టీరియా ఏకకణ జీవుల వంటి సూక్ష్మజీవుల గురించి తెలియజేసే శాస్త్రం ?

జ. సూక్ష్మజీవ శాస్త్రం

6. జీర్ణక్రియ, శ్వాసక్రియ మొదలైన వాటిని ఏ జీవశాస్త్ర విభాగంలో చదువుతారు?

జ. శరీర ధర్మ శాస్త్రం

7. పరిశ్రమలలో జీవశాస్త్ర పద్ధతులు వాడటాన్ని ఏ శాస్త్రం ద్వారా అధ్యయనం చేస్తారు?

జ. బయో టెక్నాలజీ

8. వృక్షాల పరిజ్ఞానం గురించి తెలియజేసే శాస్త్రం?

జ. వృక్ష శాస్త్రం

9. జంతువుల పరిజ్ఞానం గురించి తెలియజేసే శాస్త్రం?

జ. జంతు శాస్త్రం

SAKSHI

10. జీవుల అంతర్నిర్మాణాన్ని గురించి తెలియజేసే శాస్త్రం ?

జ. శరీర నిర్మాణ శాస్త్రం

11. శరీర అవయవాలు అవి చేసే జీవక్రియల గురించి తెలియజేసే శాస్త్రం ?

జ. శరీర ధర్మ శాస్త్రం

12. జంతు, వృక్షాల వర్గీకరణ గురించి తెలియజేసే శాస్త్రం ?

జ. వర్గీకరణ శాస్త్రం

13. వ్యాధి వల్ల జీవుల్లో కలిగే మార్పులు గురించి తెలియజేసే శాస్త్రం?

జ. వ్యాధి విజ్ఞాన శాస్త్రం

14. అనువంశికతను గురించి తెలియజేసే శాస్త్రం ?

జ. జన్యు శాస్త్రం

15. గతించిన జంతువుల, వృక్షాల గురించి అధ్యయనం చేసే శాస్త్రం ?

జ. పురాజీవ శాస్త్రం

16. గతించిన జీవుల అవశేషాలనేమంటారు?

జ. శిలాజాలు

SAKSHI